క్లుప్తంగా

నేటి నుంచి హజరత్ నత్తార్ షా వలి ఉరుసు



అగ్రహారంలోని నత్తార్ షావలి దర్గా

ఖాజీపేట : హజరత్ ఖాజా సయ్యద్ నత్తార్‌షా వలి దర్గాలో ఈ నెల 20 (శనివారం) నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా దర్గాను సుందరంగా తీర్చిదిద్దారు. 20న సర్వర్ ఖాన్ పేటలోని ఎమ్మెస్ ఖాజీ ఇంటి నుంచి గంధాన్ని దర్గ వద్దకు తీసుకు వెలతారు. 20న సర్వర్‌ఖాన్ పేట నుంచి జెండా ఉత్సవం, 21న సిద్దారం ఖదీరుల్లా ఆధ్వర్యంలో జెండా ఊరేగింపు, 22వ తేదీ ఉదయం జియారత్ తహలీల్ ఫాతేహ్ షా కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఏడాది ఖాజీపేటకు చెందిన ముస్లింలు ఉరుసును నిర్వహిస్తున్నారు. రెండు రోజులు జరిగే ప్రత్యేక ఖవ్వాలి పోటీ ఆసక్తికరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు.

చాపాడుకు చేరుకున్న పాఠ్య పుస్తకాలు



పాఠ్యపుస్తకాలను దింపుతున్న దృశ్యం

చాపాడు : 2023 – 24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాలలో చదివే ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రానికి చేరుకున్నట్లు మండల విద్యాధికారి రవిశంకర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 15,550 పుస్తకాలు వచ్చాయన్నారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తామన్నారు.

క్యారంబోర్డులు వితరణ



క్యారంబోర్డు అందిస్తున్న జింకా సుబ్రహ్మణ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయానికి, రామేశ్వరంలోని బాలబాలికల గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాల విద్యార్థులకు సాహితీ వేత్త జింకా సుబ్రహ్మణ్యం తన తల్లి జ్ఞాపకార్థం క్యారంబోర్డులను వితరణగా ఇచ్చారు. శుక్రవారం వేసవి శిక్షణా శిబిరాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను వ్యర్థం కాకుండా ఈ శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. పిల్లలు కథలు చదవడం, చెప్పడం, పద్యాలు, పాటలు, క్యారంబోర్డు, చెస్ వాటిని నేర్చుకోవడం వల్ల వారిలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని చెప్పారు. పుట్టపర్తి నారాయణాచార్యుల గ్రంథాలయం అధికారి తిరుపతమ్మ, రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్ పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శాంతికళ

ప్రొద్దుటూరు : ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ తెలిపారు. కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ఆమె పరిశీలించారు. గర్భిణులు, బాలింతలను పరీక్షించి సలహాలు, సూచనలు ఇచ్చారు. లేవలేని వారి ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి.శివప్రసాద్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ సిబ్బందికి కిట్లు పంపిణీ



టూల్‌కిట్ అందిస్తున్న రేంజర్

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల ఫారెస్టు రేంజి పరిధిలోని అటవీ సిబ్బందికి శుక్రవారం రేంజర్ వెంకటరమణారెడ్డి టూల్ కిట్లు అందచేశారు. రైన్‌కోట్, టార్చిలైట్, షూస్, హ్యాండ్ బ్యాగ్, జీపీఎస్ పరికరాలు తదితర వస్తువులు కిట్లలో ఉన్నాయి. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్స్ రమణయ్య, శ్రీకృష్ణ బీటు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో ఉన్నాం.. గెలుస్తున్నాం

- పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే రాచమల్లు



పొట్టిపాడులో రామాలయానికి రూ.5 లక్షలను కాలనీ పెద్దలకు అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

రాజుపాళెం : ప్రజల పట్ల ప్రేమ, బాధ్యత, సేవా గుణంతో ఉన్నాం. అందుకే వారి హృదయాల్లో ఉన్నాం కాబట్టే ఎన్నికల్లో గెలుస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని చిన్నశెట్టిపల్లె గ్రామ పంచాయితీలోని పొట్టిపాడు గ్రామంలో శుక్రవారం రామాలయాన్ని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా పేదరికాన్ని ప్రామాణికంగా తీసుకొని పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ఎక్కడేగాని గొడవలకు, ఫ్యాక్షన్ కు తావు లేకుండా హింసను ప్రేరేపించకుండా శాంతియుత వాతావరణంలో ఉండేలా ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని చేస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పలు విద్యుత్, ఇతర సమస్యలను పరిష్కారం చేశామని గుర్తు చేశారు. పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఏ ఒక్కటి కూడా పక్షపాత ధక్షరణితో వ్యవహరించలేదని, నిష్పక్ష పాతంగా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగనన్న 30 లక్షల మందికి ఇళ్లు కట్టిస్తున్నాడని చెప్పాడు. దళితవాడలో రామాలయం ఒక్కరు చేస్తే ఈ దశలోకి రాలేదని, అకాలనీ వారంతా కలిస్తేనే ఈ స్టేజీలోకి వచ్చిందని తెలిపాడు.

పొట్టిపాడు రామాలయానికి రూ.5 లక్షలు విరాళం

పొట్టిపాడు గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రూ.5 లక్షలు విరాళంగా ఇచ్చారు. మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎంబీ శివశంకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి చేతుల మీదుగా కాలనీ పెద్దలకు ఆ మొత్తాన్ని అందించారు. ఎంపీటీసీ సభ్యుడు శివనాగిరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దిలీప్‌కుమార్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, హరిచంద్రారెడ్డి, సర్పంచులు, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ నాగమురళి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ నరేంద్రారెడ్డి

కలసపాడు : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్ఐ నాగమురళి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది, పని నిమిత్తం స్టేషన్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అజయ్‌కుమార్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం సీఐ సురేష్‌రెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి చలివేంద్రంను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

దువ్వూరు : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని మైదుకూరు రూరల్ సీఐ నరేంద్రారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు జనాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేంద్రారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాశినాయన : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటాలని పోరుమామిళ్ల అటవీరేంజ్ అధికారి వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని శంకవరం వద్ద లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేస్తే ప్లాస్టిక్‌ను నిరోధించవచ్చన్నారు. పుట్టినరోజు, తదితర కార్యక్రమాల్లో మొక్కలు నాటడాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు మొక్కలు ఇవ్వాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సెక్షన్ అధికారి శ్రీకృష్ణ, సిబ్బంది కరుణాకర్, వెంకటేష్, కిషోర్‌కుమార్ రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని తగ్గించాలి

మైదుకూరు : పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యాన్ని తగ్గించాలని అటవీశాఖ అధికారులు కోరారు. శుక్రవారం మండలంలోని జీవీ సత్రం, లక్ష్మీపల్లె గ్రామాల్లో వారు పర్యావరణంపై అవగాహన కల్పించారు. డీఎఫ్ఓ, ప్రొద్దుటూరు రేంజి అధికారి ఆదేశాలతో చేపట్టిన లైఫ్ కార్యక్రమంలో ప్రజలకు పర్యావరణహిత జీవన శైలిని అలవర్చుకోవాలని సూచించారు. కాలుష్యాన్ని పెంచే ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని, నీరు, విద్యుత్‌ను పొదుపు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖాజీపేట అటవీ సెక్షన్ అధికారి ఎన్.రవిచంద్ర, పత్తూరు, నాగసానిపల్లె ఎఫ్ఓలు ఎం.లింగానాయక్, ఎం.కబీర్ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : లైఫ్‌స్టైల్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం రేంజర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని కోట పోలేరమ్మ ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్లు, చెత్త ఊడ్చి పంచాయతీ ట్రాక్టర్లో వేసి శుభ్రం చేశారు. ఆలయ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచేందుకు నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అనంతరం మార్కాపురం వద్ద పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శ్రీకృష్ణ, కలసపాడు జడ్పీటీసీ అంకన గురివిరెడ్డి, బీటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అందరితో జీవనశైలి ప్రతిజ్ఞ చేయించారు.

సమస్యల పరిష్కారానికే.. ఓట్ల కోసం కాదు

- సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నాం
- గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



క్రికెట్ ఆడుతున్న రఘురామిరెడ్డి

చాపాడు : సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రతి గడపకు తిరుగుతున్నామని ఓట్ల కోసం రాలేదని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని మొర్రాయిపల్లె, నాగాయపల్లె గ్రామాలలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను వెంటబెట్టుకుని గడప గడపకు వెళ్లి ఎమ్మెల్యే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే కాకుండా గ్రామాల్లో నెలకొన్న స్మశాన వాటిక సమస్య, సిమెంట్ రోడ్డు నిర్మాణం, చేతి పంపులు మరమ్మతులు వంటి తాత్కాలిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. పలు రకాలైన రెవెన్యూ పరమైన సమస్యలు రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు రఘురామిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, వైస్ ఎంపీపీ శుభకరుణమ్మ, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయరెడ్డి, మహేష్, బాలయ్య, రామ్మోహన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పెంచల్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, పీవీ రమణారెడ్డి, జయరామిరెడ్డి, మదూరు వినయ్‌కుమార్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, దళిత నాయకులు జయరాజు, బండి పుల్లయ్య, వెంకటసుబ్బయ్య, జెర్మియా, వెంకటసుబ్బారెడ్డి, పల్లవోలు రమణయ్య, ప్రసాద్, లక్ష్మీరెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మొర్రాయిపల్లెలో గడప గడపకు తిరిగే క్రమంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని పూజిస్తున్న ఆయన అభిమాని పాలూరు జయుడు అనే వృద్ధుడిని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అభినందించారు.

క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే

గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మొర్రాయిపల్లెలో సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా క్రికెట్ కిట్ అందించారు. ఈ సందర్భంగా సరదాగా కాసేపు ఎమ్మెల్యే క్రికెట్ ఆడారు.

నేడు టీఓపల్లెలో..

మండలంలోని టీఓపల్లె గ్రామ పంచాయతీలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఇంటింటి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ అమ్మవారు

బద్వేలు అర్బన్ : స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలోని సబ్‌జైలు సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం వైశాఖమాసం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే కనకదుర్గమ్మ అమ్మవారికి మామిడి పండ్లతో నిర్వహించిన ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్‌శర్మ పాల్గొన్నారు.

స్మశానానికి స్థలం కేటాయించండి



టంగుటూరులో బంగారురెడ్డిని సన్మానిస్తున్న కాలనీ వాసులు

రాజుపాళెం : మండలంలోని టంగుటూరులోని ఎస్సీ కాలనీలో స్మశానానికి స్థలం లేదని, కేటాయించాలని శుక్రవారం ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డిని కాలనీ వాసులు అడిగారు. స్పందించిన బంగారు రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, స్థలం ఇచ్చేవారుంటే తమకు తెలపాలని వారికి సూచించారు. దీంతో పాటు ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా వెంకటసుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గోపాయపల్లె సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, పెద్దసంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

పేదలకు మంచి జరిగితే చంద్రబాబు ఓర్వలేడు



సమావేశంలో మాట్లాడుతున్న పులి సునీల్

బద్వేలు అర్బన్ : పేదలకు మంచి జరిగితే చంద్రబాబు ఓర్వలేడని...అందుకే పేదలకు కేటాయిస్తున్న స్థలాలను సమాధులతో పోల్చారని ఏపీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం బద్వేలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు– పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు విలువైన ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ఓర్వలేని చంద్రబాబు వాటిని సమాధుల్లా పోలుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తుంటే ఆనందించాల్సింది పోయి అసూయతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో ఈగ యద్దారెడ్డి, సింగమాల వెంకటేశ్వర్లు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపురంలో సమస్యలను పరిష్కరిస్తాం

ప్రొద్దుటూరు : కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాపురంలో సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం లింగాపురంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య సమస్యలను పరిష్కరిస్తామని, వీధులైట్లు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తెలిపారు. సిమెంటు రోడ్లను నిర్మిస్తామన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి గురుమోహన్ పాల్గొన్నారు.

చిన్నారుల అంతర్గత శక్తులను ప్రోత్సహించాలి

పోరుమామిళ్ల : చిన్నారుల్లో అంతర్గతంగా ఉన్న శక్తులను ప్రోత్సహిస్తే వారు మరింత రాణిస్తారని రామాయపల్లె హెడ్మాస్టర్ తుపాకుల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించి సమ్మర్‌క్యాంప్‌లో భాగంగా అక్కడ జరుగుతున్న కార్యక్రమాలు పరిశీలించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆఫ్రిది పాల్గొన్నారు.

అన్నదానం

ప్రొద్దుటూరు కల్చరల్ : విశాఖ అమావాస్య సందర్భంగా శుక్రవారం రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉన్న కాలభైరవునికి శ్రీలక్ష్మీ కుబేర స్వర్ణాకర్షణ స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం కొర్రపాడు రోడ్డులోని మున్సిపల్ ప్రెటోలు బంకు సమీపంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకుడు శ్రీనివాసుల స్వామి, మల్లికార్జున, శివ, చైతన్య, సాయికృష్ణ, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య సేవలు ఎనలేనివి



పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు



సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ప్రొద్దుటూరు : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆయన సుందర్ రామిరెడ్డిగా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకున్నారని పేర్కొన్నారు. పేదలు, వ్యవసాయ కార్మికుల కోసం ఆయన జీవితాంతం శ్రమించారని అన్నారు. సీపీఎం నాయకులు ముంతాజ్, సర్వేశ్వరి, బాలసుబ్బయ్య, ఓబులేసు, సీఐటీయూ నాయకులు విజయ్‌కుమార్, సాల్మన్, చెన్నారెడ్డి, రాఘవ, మహిళా సంఘం నాయకులు వెంకటసుబ్బమ్మ, రాములమ్మ, లక్ష్మీదేవి, గురమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం ఆదర్శం కావాలి

బద్వేలు అర్బన్ : నేటి తరం కమ్యూనిస్టు నాయకులకు, సభ్యులకు సుందరయ్య జీవితం ఆదర్శం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, సీపీఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చాంద్‌బాషాలు తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటగా భూ పోరాటాలను నెలకొల్పి పేదలకు భూ పంపిణీకై కృషి చేసిన వ్యక్తి సుందరయ్య అన్నారు. గ్రామస్థాయి వ్యక్తులను చైతన్య పరిచి వారిని ఉద్యమాల బాట పట్టించి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు ప్రవీణ్, రాజు, రమణయ్య, నాగార్జున, సలోమి తదితరులు పాల్గొన్నారు.

ఐటా జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

వైవీయూ: ఆలిండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటైంది. కడప నగరం బెల్లంమండివీధిలోని మద్రస జహారాలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐటా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. అబ్దుల్‌రజాక్, జాతీయ కార్యదర్శి ఎస్. షాకీర్‌హుస్సేన్ సమక్షంలో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. జిల్లా అధ్యక్షుడిగా ఎస్.నజీర్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అబ్బాస్‌అలీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా గౌస్‌మోహిద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్.ఎం.ఖాదర్, అహ్మద్‌అలీ, జాయింట్ సెక్రటరీలుగా ఫక్రుద్దీన్, జుబేర్, కోశాధికారిగా అబ్దుల్‌కలాంలను ఎన్నుకున్నారు.

టీడీపీ హయాంలో ఒక్క ఇల్లూ ఇవ్వలేదు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : టీడీపీ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకపోగా తమ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గంలో 24వేల ఇళ్లు మంజూరు చేశామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి సంపూర్ణ హక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. ధనవంతులు తప్ప సాధారణ మధ్య తరగతి ప్రజలంతా ఎక్కువగా రెండు సెంట్లలోపుగానే ఇల్లు నిర్మించుకుంటారన్నారు. మనిషి చనిపోతే కావాల్సింది ఆరు అడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పు చాలన్న విషయాన్ని చంద్రబాబు గుర్తుంచుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్ టీడీపీలో ఉన్నప్పుడు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగలేక చంద్రబాబు వద్దకు వెళితే రూ.15వేలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఒక సెంటు స్థలాన్ని పేదలకు ఇచ్చినట్లు నిరూపించిన తర్వాతే టీడీపీ నాయకులు మాట్లాడాలని సవాల్ విసిరారు. కేవలం సీఎం జగన్‌పై అసూయ, అధికార దాహం, వయసు మీద పడటంతోనే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, లాయర్ సుబ్బయ్య, మున్సిపల్‌వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మీనారాయణరెడ్డి, మార్కెట్ దాదాపీర్, ఎమ్మార్పీఎస్ సుధాకర్ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ నజీర్ అహ్మద్‌తో ఎమ్మెల్యే మాట్లాడారు.

■ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఎంపీపీ శేఖర్ యాదవ్, రాజుపాళెం వైస్ ఎంపీపీ ఎస్ఏ నారాయణరెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్ వై.కుమార్‌రెడ్డి, అక్రమ్ గౌస్, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు మద్దూరి దేవి, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, రాయపురెడ్డి, 25వ వార్డు ఇన్‌చార్జి నూరి, గోపల్లె సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, బొల్లవరం వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా ప్రభాకర్‌రెడ్డి, హౌస్ బిల్డింగ్ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.